# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :302 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 02-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ఖర్గేకు జానా రెడ్డి లేఖ ...




త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాశారు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి.కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది

కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గర పడిందనే సమయంలో జానారెడ్డి వంటి సీనియర్ నేత లేఖ రాయడం కీలక పరిణామమనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

## నాగర్ కర్నూలు జిల్లా గ్యాంప్ రేప్ ఘటనలో సంచలన విషయాలు

నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లిన మహిళపై కొందరు దుండుగులు దారుణానికి ఒడికట్టారు. మొక్కులు తీర్చుకునే క్రమంలో ఓ మహిళ ఆలయంలో నిద్ర చేసేందుకు వెళ్లింది. అర్ధరాత్రి వేళ అక్కడి బాత్రూంలు లాక్ చేసి ఉండటంతో%ౌ% కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆలయ సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి వెళ్లింది. ఆమెకు తోడుగా వెంట వచ్చిన బంధువు కూడా వెళ్లాడు. వారు అలా వెళ్లడాన్ని టెంపుల్ కాంట్రాక్ట్ వర్కర్ గమనించాడు. తన స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు%ౌ% సమీప ప్రాంతంలో మద్యం సేవిస్తున్న వారు అక్కడి వచ్చి.. ఆమెను అడ్డగించి అత్యాచారం చేశారు. రాత్రి 12 గంటల ప్రాంతం నుంచి.. తెల్లవారుజామున 3 గంటల వరకు ఒకరి వెంట ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆమెతోపాటు వచ్చిన మరో వ్యక్తిపైనా దాడి చేసి బంధించి అత్యంత కరంగా వ్యవహరించారు. అనంతరం బాధితురాలి పుస్తెలతాడు, చెవి కమ్మలు లాక్కున్నారు. వారి నుంచి బయటపడి ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది.

ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ స్వయంగా పర్యవేక్షిస్తూ దుర్మార్గుల పనిపట్టారు. ఏడుగుర్ని అదుపులో తీసుకోగా.. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం అదుపులో ఉన్న నిందితులు.. గతంలోనూ నేరాలకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఆ దిశగానూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక.. ఘటనాస్థలాన్ని మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ పరిశీలించారు. ఊర్కొండపేట గ్యాంగ్‌రేప్ ఘటన దురదృష్టకరం అన్నారాయన. బాధితురాలు నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లడాన్ని నిందితులు ఆసరాగా తీసుకుని.. సామూహిక అత్యాచారం చేశారని వెల్లడించారు ఐజీ సత్యనారాయణ. అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపిస్తామన్నారు. జాతరలు జరిగే ఆలయాల వద్ద గస్తీ పెంచుతామని చెప్పారు. కాగా ఈ కేసులో పోలీసులు.. ఇప్పటివరకు ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మొత్తం ఎంతమంది నిందితులు ఉన్నారనే విషయంపై రెండు, మూడు రోజుల్లో క్లారిటీ రానుంది.



## రాష్ట్రంలో పర్యావరణ విధ్వంసం ఆపండి



హైదరాబాద్, హెచ్‌సీయూలో పర్యావరణ విధ్వంసాన్ని నిలిపివేయాలని కేంద్ర, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు కాంగ్రెస్ సర్కారు తీసుకున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాల గొంతునొక్కడం, విద్యార్థుల ఆందోళనను క్రూరంగా అణిచివేయడం, పచ్చదనాన్ని, జీవవైవిధ్యాన్ని విధ్వంసం చేయడం, నిధుల కోసం హైదరాబాద్ పర్యావరణాన్ని పణంగా పెట్టడం.. ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయం ఇక్కడి జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌కు ఆక్సీజన్ అందిస్తున్న ఈ ప్రాంతపు అటవీసంపదను, జీవవైవిధ్యాన్ని కాపాడాలని 'ఎక్స్' వేదికగా కోరారు. కాగా, హెచ్‌సీయూ.. తెలంగాణకే తలమానికమని, కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిందని ఎంపీ ఈటల రాజేందర్

2లో

## హెచ్‌సియూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి..



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు.. మొదట పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పి%ౌ% పేద ప్రజల ఇండ్లను బుల్డోజర్లతో కూల గొట్టించారని, అభివృద్ధి పేరు చెప్పి తొండలు కూడా గుడ్లు పెట్టని ఎండిన భూములు అంటూ గిరిజన గూడాలపై పడ్డారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నడుపుతున్నది

2లో

## వాటిని కొనేందుకు ప్రభుత్వం సిద్ధం

సిద్దిపేట, ఏప్రిల్ 1: జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (మంగళవారం) ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉ

2లో



## జమిలి ఎన్నికలపై తగ్గేదేలే అంటున్న బీజేపీ..



జమిలి ఎన్నికలపై మరింత ఫోకస్ పెంచింది బీజేపీ. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని.. మాటిమాటికి వచ్చే ఎన్నికలతో వచ్చే నష్టాన్ని వివరించాలని ఎంపీలకు సూచించారు జేపీ నడ్డా. మరోవైపు ఆఫీస్ బేరర్స్, జిల్లా అధ్యక్షులతో భేటీ అయిన కిషన్ రెడ్డి.. కాంగ్రెస్ హామీల అమలుపై ప్రజా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి కార్యక్రమాలు.. జమిలి ఎన్నికలపై పార్టీ ఎంపీలకు వీడియో కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం చేశారు బీజేపీ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా. ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవం.. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు. వాటిని అమలు చేసేందుకు బీజేపీ ఎంపీలను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు నడ్డా. అలాగే జమిలి ఎన్నికలపై ప్రజల్లో విస్తృతంగా

2లో

## వాటిని కొనేందుకు ప్రభుత్వం సిద్ధం

ండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో పర్యావరణ విధ్వంసం ఆపండి

గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ భూములు అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు కట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. "హైదరాబాద్ లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారింది. రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదు. విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. యూనివర్శిటీ భూముల్లో ఎన్నో వనరులు ఉన్నాయని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ భూమి అయినప్పటికీ... ప్రకృతికి నష్టం కలిగించే చర్యలు తీసుకోవడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా బీజేపీ నిజమైన పోరాటం చేస్తుందని చెప్పారు.

## సన్న బియ్యం పంపిణీ... దేశ చరిత్రలో నిలిచిపోయే పథకం

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 01:
దేశంలోనే మొట్టమొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ దేనని తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలోని రేషన్ షాపులో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా క్వాలిటీ గల సన్నబియ్యాన్నిఈ నెల నుండి పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ పథకాన్ని దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం చరిత్రలో నేర్చుకునే పథకం అని తెలిపారు. గ్రామాల్లోని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు 1400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం నిరుద్యోగులు తమ కాళ్లపై నిలబడే విధంగా రాజీవ్ యువ వికాస పథకం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని అలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గానికి 3500 పైసలుకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుట కొరకు శక్తి వంచన లేకుండా కష్టపడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సన్న బియ్యం పంపిణీ పథకంలో ఎలాంటి అవకతవకలు జరిగిన డీలర్లు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, టిపిసిసి నాయకులు గుడిపాటి నర్సయ్య, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీను కలకోట్ల మల్లేష్ మిర్యాల నాగయ్య మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హెచ్‌సియూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి..

ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా అని వ్యాఖ్యానించారు. ఇంకా "నువ్వు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధివా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్‌వా.. విధ్వంసం ఒక్కటే నీ ఎజెండా%ౌ% ఖజానాకు కాసులు నింపుకోవడమే నీ లక్ష్యం%ౌ%సెలవు దినాల్లో, అర్ధరాత్రి నీ బుల్డోజర్లు ఎందుకు నడుస్తున్నాయి ముఖ్యమంత్రి... కోర్టులు అంటే ఎందుకు నీకు అంత భయం%ౌ% హెచ్‌సీయూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి". కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.కాగా "రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగలు ఉండవన్నావు కదా.. మరిప్పుడు ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పలువురు హెచ్‌సీయూ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూముల పరిరక్షణకు యూనివర్సిటీ విద్యార్థులు చూపుతున్న తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. హెచ్‌సీయూలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు చెబుతున్నారని, వారి ఆచూకీని ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్‌సీయూకు రెండు సార్లు వచ్చి వెళ్లిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు తాజా అంశంపైనా స్పందించాలని కోరారు. బీజేపీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు... ఈ విషయమై ఎందుకు మాట్లాడడం లేదు.. విద్యార్థుల తరఫున నిలబడేందుకు వారి మనసు రావడం లేదా.. అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీల్లో 45,000 ఎకరాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. 400 ఎకరాలపై ఎందుకింత దారుణంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వందలాది బుల్డోజర్లతో అక్కడున్న చెట్లు, జంతువులను చంపి.. మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. హెచ్‌సీయూ చుట్టూ ఉన్న పచ్చదనాన్ని కాపాడుకోగలిగితే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని.. లేదంటే ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

## జమిలి ఎన్నికలపై తగ్గేదేలే అంటున్న బీజేపీ..

అవగాహన కల్పించాలని ఎంపీలకు సూచించారాయన. దేశమంతటా ఒకేసారి లోక్‌సభ, శాసనసభలకు ఎన్నికలు జరిగితే నిర్వహణ వ్యయం, మానవ వనరుల వినియోగం గణనీయంగా తగ్గడంతో పాటు ప్రభుత్వాల పనికి అంతరాయం ఉండదన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో కూడా దేశమంతటా ఒకేసారి ఎన్నికలు జరిగిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కేంద్రంలో ఉండే పార్టీకి ప్రయోజమని.. ప్రాంతీయ పార్టీలకు నష్టమన్న వాదనలో పసలేదన్న విషయాన్ని ఇంకాస్త గట్టిగా చెప్పాలని సూచించారు. ఒకే దేశం ఒకే ఎన్నికతో ఆర్థిక వ్యవస్థకు నష్టం జరగకుండా ఉంటుందని ప్రజలకు వివరించాలన్నారు నడ్డా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉజ్వల్ గ్యాస్, పీఎం కిసాన్, బేటీ బచావో, బేటీ పడావో, జీవన్ జ్యోతి, సురక్ష బీమా లాంటి పథకాలను కూడా ప్రజల్లోకి ఎంపీలు తీసుకెళ్లాలన్నారు. మరోవైపు హైదరాబాద్ బీజేపీ ఆఫీస్‌లో ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్షులతో భేటీ ఆయ్యారు కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ, వన్ నేషన్ వన్ ఎలక్షన్, అటల్ జీ శతజయంతి ఉత్సవాలపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని.. ప్రజా పోరాటాలు చేయాలని నేతలకు సూచించారు కిషన్ రెడ్డి.

## సన్న బియ్యం ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు

### పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ఇందిరమ్మ రాజ్యం.

సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి( నమస్తే హైదరాబాద్):
తిరుమలగిరి మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం ( రేషన్ దుకాణం) 1నందు సన్న బియ్యం ప్రారంభించి పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడారు.భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల, అణగారిన,దళిత,గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యామని ఆయన చెప్పారు ప్రతి పేదవాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా పనిచేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరోజు సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేసింది లేదని, ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల తయారీకి కంపెనీకి వెళ్లిన పట్టించుకోలేదని, బియ్యం మార్పులకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగున ఉన్న దిగువన ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరించారని విమర్శించారు.అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని రేషన్ కార్డుల మంజూరుకి నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల మంజూరు జరుగుతుందని పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డగా తుంగతుర్తి అభివృద్ధికి శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన సుందబియ్యంతో వంటచేసి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ గారికి రాష్ట్ర వ్యవసాయ





కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ రుచి చూపించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సొజు చామంతి నరేష్ అనంతరం వారు సన్న బియ్యం వంట బాగుందని సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో డిసిసి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మెంబర్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తాసిల్దార్ హరిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ జమిలాల్ కందుకూరి లక్ష్మయ్య అంబేద్కర్ వంశీ గజ్జి లింగన్న నాయిని కృష్ణ ఎస్ టి సెల్ చైర్మన్ ప్రేమ్ ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీను కందుకూరి లక్ష్మయ్య వంగాల దానయ్య మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేశ్ ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రసాద్ హ్యాపీ రిటైర్మెంట్ లో పాల్గొన్న మెడికల్ స్టాఫ్




ఘట్కేసర్ ఏప్రిల్ 1 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ ప్రసాద్ హ్యాపీ రిటైర్మెంట్ ఫంక్షన్ లో పాల్గొన్న మెడికల్ స్టాప్( డాక్టర్స్, నర్సెస్, సపోర్టింగ్ స్టాప్), రాజకీయ నాయకులు, ఘట్కేసర్ మండలే కాకుండా చుట్టుపక్కల మండలాల నుంచి ఎంతోమంది ప్రజలు విచ్చేసి డాక్టర్ ప్రసాద్ ని ఘనంగా సన్మానించుకొని వారు చేసిన సేవలను గుర్తు చేశారు. డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ రిటైర్మెంట్ ఉద్యోగానికే కానీ నాకు కాదని అన్నారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

# ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

## సగ్గం నర్సయ్య యాదవ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 1: ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్‌పార్టీ దని వెంపటి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నర్సయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.తెలంగాణ అకాంక్షల విషయంలో కూడా సమకాలీన సాక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ పథకం నిలిచిందని చెప్పారు. పేదల ఆకలి తీర్చాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి రుజువు చేసిందని, సన్న బియ్యం రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య,ఉపాధ్యక్షుడు మూరగుండ్ల వీరయ్య, కొండ వెంకన్న, సూదగాని రాజయ్య,పులుగుజ్జ నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, కొండగడుపుల ముత్తయ్య, ఎల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## దాయం ఝాన్సీ రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 1: ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదగాని రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, డీలర్ అబ్బ గాని వెంకన్న , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదింటి బిడ్డకు కడుపు నిండా అన్నం పెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**





నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 01) ప్రతి పేదింటి బిడ్డకు కడుపునిండా అన్నం పెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ దేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమమంలో భాగంగా వారు ఫణిగిరి గ్రామంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం నెంబర్ 5 నందు సన్న బియ్యం పంపిణి ప్రారంభించి ప్రజలకి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ద్వారా ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగున ఉన్న ప్రతి పేదవానికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు. పేదలకు నాన్యమైన సన్న బియ్యం పంపినితో కడుపు నిండా అన్నం పెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతి పేదవాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని రేషన్ కార్డుల మంజూరుకి నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు తమ సొంత కాళ్ల మీద నిలబడి ఉపాధిని కల్పించుకునే అవకాశాన్ని కల్పిస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు పద్నాలుగు వందల కోట్ల ప్రాజెక్టులు నియోజకవర్గానికి తీసుకువచ్చానని తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానాని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించడం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు మరియు డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సొజు చామంతి నరేష్, పిఏసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పలి, తహసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపిడిఓ కే మారయ్య, రేషన్ షాప్ డీలర్ కల్లెట్లపల్లి సూరయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు నర్సింహా రెడ్డి,ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి పులిగిల్ల వీరమల్లు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యూ భూముల ఆక్రమణ నిలిపివేయకుంటే మరో తెలంగాణా ఉద్యమం మొదలవుతుంది -వర్కల శివకిశోర్ గౌడ్



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపించే విధంగా పరిపాలన విధానం నడుస్తుందని ఓ యు టి ఎస్ జాక్ స్టేట్ కో కన్వీనర్ వర్కల శివకిశోర్ గౌడ్ అన్నాడు అయన మాట్లాడుతూ హెచ్ సీ యు భూముల ఆక్రమణ నిలిపి వేయాలని, పర్యావరణాన్ని, జీవవైవిద్యాన్ని నష్టం చేకూర్చే విధానాలను మానుకోవాలని గత వారం రోజులుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సర్కారు విద్యార్థుల పట్ల నిరంకుశత్వం వీడి విద్యార్థులతో చర్చించాలని వర్కల శివ గౌడ్ డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో పెట్టబడుదారులు ఎలాంటి పెట్టబడులను పెట్టకుండా భయపడే విధంగా రాష్ట్ర పరిపాలన నడుస్తుంది భవిష్యత్ తరాల కోసం 400 ఎకరాల భూమి అమ్మకుండా హెచ్ సి యూ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికే తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతూ ముందుకు కదలాలని అన్నారు.ఏది ఏమైనా కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఇట్లాంటి పరిపాలనను మనమే అడ్డుకోవాలి ఇది ఇలాగే కొనసాగితే మరో తెలంగాణా ఉద్యమం చావిచుడాల్సి వస్తుంది అని అన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రారంభోత్సవ నూతన కమిటీ ఎన్నిక



నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 01)మండల పరిధిలోని పసునూర్ గ్రామములో మంగళవారం డా,బి.అర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రారంబోత్సవ కమిటీ ఫౌండర్%డ%చైర్మన్ ఎం.అర్.పి.ఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షులు డా:మల్లేపాక అనిల్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగ పత్తేపురం శోభన్ బాబు ప్రధానకార్యదర్శి పంది శ్రీను ఉపాధ్యక్షులు నరాల అశోక్, ఊటుకూరి.గోవర్ధన్, మల్లెపాక కృష్ణ, మల్లెపాక దశరథ, కోశాధికారిగా మాల్లేపాక సుధాకర్,సహాయ కార్యదర్శులు మల్లెపాక గణేష్,నరాల నరేష్, నరాల గోపి, పత్తేపురం రాఖీ,అధికార ప్రతినిధులు,మాల్లెపాక రవీందర్,నరాల వీరయ్య,ఎం. కొటేష్, మల్లెపాక కిషోర్, గౌరవ అధ్యక్షులుగా మల్లెపాక సుధాకర్, మాల్లెపాక దుర్గయ్య,పత్తేపురం ఎల్లయ్య,నరాల నాగయ్య, కార్యవర్గ సభ్యులు,మల్లెపాక శంభయ్య,చింతల కర్ణాకర్,ఆటో సతీష్,మల్లెపాక నాగార్జున (కళాకారులు),మల్లేపాక సందీప్, మల్లెపాక రాజు(హైదరాబాద్), నరాల నరహరి,పత్తేపూరం సుధాకర్,మల్లేపాక ప్రదీప్,నరాల చిన నాగయ్య,నరాల శ్రీను, ఊటుకూరి ప్రసాద్,నరాల బుచ్చిరాములు,నరాల అబ్బయ్య, మల్లెపాక సైదులు ఎం.శ్రీను లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పత్తేపురం శోభన్ బాబు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను ప్రతిష్టాపన చేసి వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.

# రాజీవ్ యూవ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**మొకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి సత్యం ,**



నమస్తే హైదరాబాద్ : రాజీవ్ యువ వికాస పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మొకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి సత్యం అన్నారు, మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాజీవ్ వికాస పథకం తీసుకోరావడం జరిగిందని అర్హులైన యువతి యువకులు ఈనెల 14 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు, ఈనెల 5 వరకే ఉండే అవకాశాన్ని ఈ నెల ఒక 14 వరకు పొడించడం జరిగిందని అన్నారు, యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు

## యన్నంపేటలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పోలగోని సహదేవ్



పోచారం ఏప్రిల్ 1 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని యన్నంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలగొని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో రేషన్ షాపులో ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం రేషన్ షాపులో సన్న బియ్యం ఇవ్వడం జరిగింది, కాంగ్రెస్ పార్టీతోనే ఇచ్చిన వాగ్దానం నెరవేరుతుందని నిరూపణ అయిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్, గణేష్, శ్రీశైలం, నందు, కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసంక్షేమమే ప్రజ ప్రభుత్వ లక్ష్యం..

### పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ చేసిన తుంగతుర్తి రవి



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని,ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం వారు 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్,కాంగ్రెస్ నాయకులు వంగూరి పరమేష్,కొల్తూరి సాయి,ఉమేష్ రెడ్డి,జోగు సోమయ్య, మహేశ్వరప్ప, సాయి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పెల్లి సత్తయ్య చిత్రపటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల పెల్లి సత్తయ్య సోమవారం మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మృతిచెందిన తాళ్ల పెల్లి సత్తయ్య ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తాళ్ల పెల్లి సత్తయ్య చనిపోవడం చాలా బాధాకర విషయం అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ

### నిర్మాల గ్రామంలో సన్న బియ్యం ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### సన్న బియ్యం పంపిణీ చేసినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంని తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో డీలర్ బల్లె సోమశేఖర్ రేషన్ షాపు వద్ద సన్న బియ్యం కార్యక్రమం మంగళవారం రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి సన్న బియ్యం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు రేషన్ కార్డులు పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి . రేషన్ షాపులను నిర్వీర్వ%శీ% చేయడంతో పాటు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకుని నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఇంకా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అయితే వడ్డీ లేని రుణాలు లెక్కలేనన్ని ఇస్తుంది. ఇంకా 200యూనిట్లు కరెంటు ఫ్రీ అయినా 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం అయినా ఇవన్నీ మన ప్రభుత్వం చేపడుతుంది. అట్లనే ఐదు లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలు కూడా పెంచడం జరిగింది. అలాగే ఆరోగ్యశ్రీ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ తీసుకువచ్చిన పథకమే ఆరోగ్యశ్రీ ఇప్పుడు దాని 5 లక్షల నుంచి 10 లక్షల చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చనిపోతే 10 లక్షల బీమా పథకం ప్రభుత్వం మనకు చేపట్టింది. ఇవన్నీ మన ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, అధికారులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు,

# బిజెపి పార్టీలో భారీ చేరికలు

### పార్టీ కండువా కప్పిన దుబ్బ రాజశేఖర్ గౌడ్







దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందడుగు వేసిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గౌని రాజ దేవరుప్పుల మండలం చెప్పరాళ్లబండ తండా గ్రామంలోని వివిధ పార్టీల నుండి జోరుగా బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. పథకలను చూసి జోరుగా బిజెపి పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన బిజెపి పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు. బిజెపి పార్టీలో చేరిన వారు జరుపుల నరసింహ,ధరావత్ శ్రీనివాస్, దాసర్ల రాజకుమార్, ధరావత్ సురేందర్, ధరావత్ రవి దాసర్ల కిష్టయ్య, దాసర్ల నాగయ్య, దాసర్ల వెంకన్న, జరుపుల దేవా నాయక్, జరుపలచంద్రు, ధరావత్ నరసింహ, భూక్య రవీందర్ ,దాసర్ల కనకయ్య, గ్రామ యువకులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ, ఓబీసీ మోస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్, మండల ఉపాధ్యక్షుడు భాస్కర్, మహేష్, యువమోర్చ కరుణాకర్, అన్వేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్



నమస్తే హైదరాబాద్ :ౕ నర్సంపేట పట్టణంలోని 21, 22,వ డివిజన్లో 8 నెంబర్ రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్

ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో గతంలో 500 కే గ్యాస్, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను కూడా విజయవంతంగా అమలు చేస్తుందని నర్సంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాధవరెడ్డి నాయకత్వంలో ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా భాగస్వాములై చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, బాణాల శ్రీనివాసు,దండెం రతన్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, పట్టా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి పటేల్, 22వ డివిజన్ మైనార్టీ నాయకులు ఎండి వాజిద్,స్వచ్ఛంద సంస్థల నాయకులు బెజ్జంకి ప్రభాకర్ డీలర్ శశిరేఖ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ స మ్మేళనంఘనంగాజరుపుకున్నా
## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలిశాల విద్యార్థులు





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా తుంగ తుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలోని జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతివరకుచదువుకున్న2000-2001 బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఇరవై నాలుగు సంవత్సరాల తర్వాత ఆ త్మీయసమ్మేళనకార్యక్రమాన్నిమం గళవారం ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా పూర్వ విద్యా ర్థులు ఒకరికి ఒకరు యోగక్షేమాల తో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తాము చదువుకున్నటు వంటి పాఠశాల ప్రాంగణంలో నాటి పూర్వపు గురువులను పిలుచుకొని ఘనంగాసన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలనునెమరువేసుకొని యో గక్షేమాలు అడిగి తెలుసుకొనివారి తోటి చదువుకున్నపూర్వపువిద్యా ర్థి బీనుయాకన్న ఇటీవల అకస్మా త్తుగా మరణించగావారికుటుంబా నికి స్నేహితులు బీసుఅనితకుటుం బానికి యాకన్నతోటిచదువుకున్న పూర్వపువిద్యార్థులు ముప్పైవేల రూపాయల ఆర్థికసహాయాన్ని ఉ పాధ్యాయులసమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుకునూరి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు రామలింగయ్య, శ్రీను, రవీందర్,శ్రీనివాస్,పార్థసారథి,అనం త రెడ్డి, ఈశ్వరయ్య, పాపయ్య, సత్యనారాయణ రెడ్డి,బండి యా దగిరి,ఆకులరమేష్,పూర్వపు వి ద్యార్థులు దరవత్ రాజశేఖర్ నా యక్,ధూపటి వెంకన్న, మద్దెల యాదగిరి,ఏపూరి రవేష్,వాలో తు మంగునాయక్,శంకరాచారి, మహేంద్ర చారి,మురళికృష్ణ,సోమ న్న,పాలకుర్తి సవిత, జిలకర మల్లే శ్వరి,ఆకుల మంజుల,చేనుస్వరూ ప,బ్రహ్మదేవర త్రివేణి,ధూపటీ ఇం దిర, మద్దెల ఏకలక్ష్మి, పూర్వపు వి ద్యార్థులు,ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి విగ్రహ ప్రతిష్ట...





**నమస్తే హైదరాబాద్ :** అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామం లో శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి విగ్రహ ప్రతిష్ట మరియు జలాభిషేకం కార్యక్రమానిక విగ్రహాదాతమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి గారు హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గౌడ సంఘం నాయకులు వారిని శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రవీందర్ మాజీ వార్డ్ నెంబర్ కంబాల అంజయ్య బెజగం పుల్లయ్య అల్లం వెంకన్న బూత్ కమిటీ అధ్యక్షులు బెజగం ఆంజనేయులు కొత్తపెల్లి కిష్టయ్య ఎల్లబోయిన ఏకమల్లు మందుల సోమన్న గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం.
## దామన్న వేనన్న ప్రియ శిష్యుడు కాసాని పాపన్న గౌడ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ




**నమస్తే హైదరాబాద్ :**
రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. ఆత్మకూరు (%వా%)మండలం. మక్త కొత్తగూడెం, గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దామన్న,వేనన్న, ప్రియ శిష్యుడు కాసాని పాపయ్య గౌడ్, ఆధ్వర్యంలో, సన్న బియ్య%శీ% పంపిణీ కార్యక్రమం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అబిష్టానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు. జిల్లా ఐ ఎన్ టి సి యు అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్,, గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల గంగయ్య, అధ్యక్షులు కోటలింగయ్య,, మాజీ సర్పంచులు కాసాని హనుమంతు గౌడ్, బద్దం అంజిరెడ్డి, డీలర్ బండారు శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, రెడ్డి రామ్మూర్తి, కలిమెళ్ళ, సైదులు, తిప్పర్తి శ్రీనివాసు, తిప్పర్తి లింగయ్య, బొలక మల్లయ్య, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ సందర్భంగా గ్రామ ప్రజలంతా సంతోషంగా ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి
## - సన్న బియ్యంతో పేదల సంతోషం
## - గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**నమస్తే హైదరాబాద్ :** ఏప్రిల్ 1: రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు రేషన్ దుకాణాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని, గతంలో రూ. 5 కిలో బియ్యం ఉన్నదాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రూ. 2 లకు బియ్యం ఇచ్చారని తదుపరి కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదీనన్నారు. ఇప్పుడు కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ , అజ్గార్ జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్, సత్యం, అరుణ్ ,శ్రావణ్, ఈదుగాని శివులు, దయ్యాల యాదగిరి, కిష్ట, రెడ్డి, అంజద్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర....
## యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహస్వామి పాదాల నుండి ఎర్రవెల్లి కేసీఆర్ నివాసం వరకు....



**నమస్తే హైదరాబాద్ :**
యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహస్వామికి పూజలు నిర్వహించిన తదుపరి పాదయాత్రను మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాదయాత్రను ప్రారంభిస్తారు .ఆలేరు నియోజకవర్గ ప్రాంత సమస్యలు రైతుబంధు, రైతు బీమా,రుణమాఫీ ,పింఛన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు ,కరెంటు సమస్యలు యాదగిరిగుట్ట ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు వివరించే అందుకు ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, రైతులు, కార్యకర్తలు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొని కెసిఆర్ వద్దకు వెళ్లి పలు సమస్యలు గురించి వివరించనున్నారు..అలాగే శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం దర్శించాలని కోరడం జరుగుతుంది. మోటకొండూరు మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగాల పార్టీ శ్రేణులు యాదగిరిగుట్ట పాదాల వద్దకు ఉదయం 8 గంటలకు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మోటకొండూరు మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్, జనరల్ సెక్రెటరీ ఎగ్గిడి కృష్ణ ,గ్రామశాఖ అధ్యక్షులు భూమండల సుధీర్, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ,ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు బొట్ల శీను, అంబాల హరీష్,బొట్ల పాండు, జివిలికపల్లి వెంకటేష్ ,గ్రామశాఖ ఉపాధ్యక్షులు నక్కీర్త ఉప్పలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు,మండల నాయకులు భూమండ్ల యాదయ్య బొట్ల ప్రశాంత్ ,వంగపల్లి సురేష్ ,బొట్ల నరేష్, వంగపల్లి నరేష్ రామిడి విఠల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జటాయు కాస్మెటిక్స్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు

**నమస్తే హైదరాబాద్ :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జటాయు కాస్మెటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హనుమాన్ మాల దరించిన భక్తులకు బండి లక్ష్మణ్ దంపతులు మంగళవారం భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమన్ మాల ధరించి ఎంతో నిష్టతో ఆంజనేయుడిని పూజిస్తూన్న మాలదారులకు బిక్ష ఏర్పాటు చేయడం సంతోషాన్ని కలిగించిందని అన్నారు. హనుమంతుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు.

## విధ్వంసం. నిర్బంధం. నడుస్తున్న. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీ పట్నం కపిల్ BJYM జిల్లా అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ :** భారతీయ జనతా యువ మోర్చా నాయకులను %ఎజఖ% భూమి రక్షించడానికి వెళ్తారని భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ గారు ముందస్తుగా బీజేవైఎం జిల్లా అధ్యక్ష పట్నం కపిల్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, కటకమోజు ఉషా కిరణ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించారు .... ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి పచ్చని ప్రకృతిని నాశనం చేస్తూ కుతంత్రాలతో సాగుతున్న కాంగ్రెస్ పాలన అని అన్నారు

%ఎజఖ% లో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడాన్ని అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే భూములను తెగ అమ్మడమా...? ప్రజా పాలన అంటే ప్రకృతిని సర్వనాశనం చేయడమా....? ప్రజా పాలన అంటే విద్యార్థులను యువకులను అక్రమ కేసులతో అరెస్టు చేయడమా...? అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..

దేశంలో ఎమర్జెన్సీ విధించిన రోజులను గుర్తు చేస్తూ నియంతృత్వ పాలనను తెలంగాణలో అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నూకలు దగ్గరపడ్డాయి ఆయన అన్నారు, విధ్వంసం. నిర్బంధం. నడుస్తున్న . రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిష్టిబొమ్మలను ఖననంచేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ...

## పర్వతగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సాయంత్రం సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని,రాత్రి వేళలో రౌడీషీటర్ పై నిఘా ఉంచాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉన్నా తనని నేరుగా గా కలవచ్చని తెలిపారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుస సెలవుల నేపథ్యంలో తిరుమలకు వచ్చే భక్తుల తాకిడీ పెరిగింది. టోకెన్లు లేనివారికి శ్రీవారి సర్వ దర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. మరోవైపు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లలో వేంకటేశ్వరుడి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. సోమవారం స్వామిని 73,007 మంది దర్శించుకోగా.. 25,733 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.3.04 కోట్లు వచ్చినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఇకపోతే, ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 6 గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. ఇదిలా ఉంటే, భక్తుల రద్దీకి అనుగుణంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది టీటీడీ. ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో పెరుగుతున్న



భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనాల పరంగా మార్పులు చేపట్టనుంది. గతంలో బ్రేక్ దర్శనాల విషయంలో అనేక సిఫారసుల ద్వారా టికెట్లు పొందేందుకు వీలుండగా ఉండేది. కానీ, ఇప్పుడు దీనిని గణనీయంగా తగ్గించేందుకు టీటీడీ కసరత్తు మొదలుపెట్టింది. భక్తులకు మరింత సౌకర్యంగా దర్శనం కల్పించేందుకు, వసతి ఏర్పాట్ల కోసం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు గానూ గూగుల్‌తో ఒప్పందాన్ని కూడా టీటీడీ పరిశీలిస్తున్నట్టుగా తెలిసింది.

## రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

### మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్

**నమస్తే హైదరాబాద్ :**



తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్.

రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ యాదాద్రి భువనగిరి విద్యా విభాగం తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎదుట మంగళవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ నుంచి దశలవారీగా తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 16న ఎంజీయూ వీసీకి, 23న నల్లగొండ ఆర్డీఓకు వేర్వేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ థియరీ పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

ప్రభుత్వం స్పందించకపోవడంతో పరీక్షల బహిష్కరణ

ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మాత్మ గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు గత నాలుగు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయానికి యాజమాన్యాలు సిద్ధమైనట్లు వెల్లడించారు. విద్యార్థుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా నాలుగేళ్లుగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. దీంతో అధ్యాపకుల జీతాలు, భవనాల రెట్లు, కరెంట్ బిల్లులు, మున్సిపల్ ట్యాక్స్‌లు, యూనివర్సిటీ వివిధ ఫీజులను అప్పులు చేసి చెల్లించినట్లు తెలిపారు. ఇప్పటికే లక్షల రూపాయల అప్పులు అయ్యాయని, ఇక అప్పుచేసి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతోనే చేసేదేమి లేక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.

ఆరు నెలలుగా వేతనాలు లేవు

యాదాద్రి భువనగిరి జిల్లా మరియు ఎంజీయూ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంజీయూ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, మాజీ ఓఎస్డీ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని కలిసి అధ్యాపకులు తమ గోడు వెలిబుచ్చారు. వేతనాలు ఇవ్వడం లేదు కాబట్టి ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమల కృష్ణయ్య మరియు యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు యాకుబ్ బాబా తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను, అధ్యాపకులను ఆదుకోవాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అధ్యాపకులు ఉన్నారు.

రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ అని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడిగా నిర్ణయం తీసుకొని తెలియజేశారు.

## ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

### – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా ను, జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని నర్సింహ డిమాండ్ చేసినారు.

# చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ

## పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన

## ఇల్లందలో సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు







నమస్తే హైదరాబాద్ : :గతంలో ఏ ప్రభుత్వాలు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన చేయలేదని,నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచన,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ప్రతి పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని భవిష్యత్తులో ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని వర్దన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు.మంగళవారం వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పథకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని,ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని,రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు తెలిపారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు,దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామన్నారు.దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందని,ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది,రైతుల శ్రమ ఎక్కడికీ పోదు,ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం,మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం,రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది,సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్ ,నాయకులు మహమ్మద్ చోటే,పోశాల వెంకన్న గౌడ్,అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టడమే రాష్ట్ర బీజేపీ ఎంపీల లక్ష్యం

## ప్రజాస్వామ్యం పై నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పాలించే నైతిక అర్హత లేదు

## జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ సభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారని వారి వల్ల మన రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని,వారు కేవలం ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కోడెం కన్వెన్షన్ హాల్ లో ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాడు బీజేపీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు.కేంద్రమంత్రి అమిత్ షా నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానపరిచిందని ఆరోపించారు. ఓటు హక్కు ద్వారా సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు దేవుడేనని స్పష్టం చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు ఆపాలన్నారు. జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య%శీ% పై ఏ మాత్రం నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పరిపాలించే నైతిక అర్హత లేదని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండల,గ్రామ నాయకులు జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,జిల్లా నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,ఐనవోలు, పర్వతగిరి,వర్దన్నపేట,హసన్ పర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఎద్దు సత్యనారాయణ, పోరెడ్డి మహేందర్ రెడ్డి,కార్పొరేటర్లు,నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 32 కిలోల ఎండు గంజాయి పట్టివేత

## ఇద్దరు గంజాయి రవాణాదారుల అరెస్ట్ 16లక్షల పై చిలుకు విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

నమస్తే హైదరాబాద్ : :అక్రమంగా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను వర్దన్నపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వర్దన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు ఒక నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు వర్ధన్నపేట బస్టాండ్ పక్కనగల భారతీయ స్టేట్ బ్యాంకు ముందు ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన సామ్సంగ్ దళ బెహరా తండ్రి ఇసాక్ దళ బెహరా( 33) కులం:ఆదివాసి, వృత్తి:వ్యవసాయం నివాసం జ్యోతి నగర్,సురడ, గంజాం జిల్లా,ఒడిస్సా రాష్ట్రం,మార్తో రహేతో భర్త గిరిజన్ (40) కులం:ఆదివాసి,వృత్తి :వ్యవసాయం నివాసం జ్యోతి నగర్,సురడ,గంజాం జిల్లా,ఒడిస్సా రాష్ట్రం అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని అనే మహిళ ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకొని ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ వద్ద ఈనెల 28 రోజున రాత్రి 8:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి ఈనెల 29 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ వద్ద ట్రైన్ దిగి మరల 4:00 గంటలకు




విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ప్రెస్ ఎక్కి సూరత్ వెళ్ళుచుండగా అందాజ రాత్రి 8:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొనగా అచట పోలీసులు బోగీలు చెక్ చేయుచున్నది చూసి నేరస్తులు ఇద్దరి వద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకొని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లి పక్కనే గల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోజు రాత్రి ఉండి తెల్లవారి 30తేదీన ఉదయం10:00 గంటలకు అలా సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ కి వెళ్లగా ఇక్కడ పోలీసులు కనపడక మరల తిరిగి బస్టాండ్ కి వచ్చి ఆరోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 31 రోజున ఒక ఆటో ఎక్కి కొంత దూరం వెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగి రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 1.04.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి రాగా వారు దగ్గర్లోనే వర్ధన్నపేట బస్టాండ్ ఉన్నదని చెప్పగా మేము బస్టాండ్ పక్కన గల ఎస్బిఐ బ్యాంకు ముందు బస్సు కోసం, ఎదురుచూస్తుండగా మేము వెళ్లి పట్టుకున్నామని వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని విలువ అందాజ 16,37,500 ఉంటుందని ఇద్దరు నేరస్థులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్ రావు,ఎస్ఐ మెరుగు రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొడాలి నాని ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉంది..?

తీవ్ర అనారోగ్యంతో మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని కుటుంబ సభ్యులు ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించారు. అనారోగ్యంతో ఐదు రోజుల క్రితం ఆయన హైదరాబాద్ %ూ×+% ఆస్పత్రిలో చేరారు. గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్న కొడాలి నానికి వైద్యులు ట్రీట్‌మెంట్ చేశారు. అయితే.. ఆయనకు గుండెలోనూ సమస్య ఉన్నట్లు తేల్చారు వైద్యులు. మూడు రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉండడంతో సర్జరీ చేయాలని సూచించారు. గుండెకు సంబంధించిన మూడు వాల్వ్ మూసుకుపోగా సర్జరీ చేసేందుకు ప్రయత్నించారు. అయితే.. హార్ట్ సర్జరీ చేసేందుకు కొడాలి ఆరోగ్యం సహకరించకపోవడంతో కుటుంబ సభ్యులు ప్రత్యేక విమానంలో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తీసుకెళ్లారు. దాంతో.. అత్యవసరంగా క్రిటికల్ సర్జరీ ద్వారా కొడాలి నాని హార్ట్‌కు స్టంట్స్ వేయడం కానీ.. బైపాస్ సర్జరీ కానీ చేయనున్నారు. కొడాలి ఆరోగ్య పరిస్థితులను బట్టి ఇవాళ, రేపట్లో ముంబై ఆస్పత్రిలో వైద్యులు సర్జరీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక.. ఇటీవల వల్లభనేని వంశీ కేసు విచారణ సమయంలో విజయవాడ జిల్లా జైలు దగ్గర కొడాలి నాని చాలా యాక్టీవ్ కనిపించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యతో హైదరాబాద్ %ూ×+% ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. దీనిపై కొడాలి టీమ్ ఎక్స్ వేదికగా రియాక్ట్ అయింది. కేవలం గ్యాస్ట్రిక్ సమస్యతోనే బాధపడుతున్నారని.. ఆందోళన అవసరం లేదని వివరణ ఇచ్చింది. ఈ క్రమంలోనే.. కొడాలి నానికి గుండెకు సంబంధించిన సమస్యలు బయటపడడం ఆందోళన కలిగిస్తోంది.

# సినిమా




## ఎమ్ఎన్‌సీ జాబ్ వదిలేసి సినిమాల్లోకి.

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఆమె టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. ఎంతలా అంటే ఇప్పటివరకు ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలన్నీ హిట్లే. కానీ ఎందుకో గానీ ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకోలేకపోతోంది. అందుకే 2017లో సినిమా ఇండస్ట్రీలోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఇప్పటివరకు కేవలం 8 సినిమాలే చేసింది. అందులోనూ రెండు క్యామియో పాత్రలే. విజయ్ దేవరకొండ, సత్య దేవ్, కిరణ్ అబ్బవరం, సిద్దూ జొన్నలగడ్డ లాంటి క్రేజీ హీరోలతో సినిమాలు చేసింది. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందిచ్చింది. కానీ ప్రస్తుతం ఈ సొగసరికి హీరోయిన్ అవకాశాలే రావడం లేదు. ఈ బ్యూటీ హీరోయిన్ గా కనిపించి సుమారు మూడేళ్లు అవుతోంది. ఇక గతేడాది ఓ సూపర్ హిట్ సీక్వెల్ లో తళుక్కుమంది. ఇటీవలే రిలీజైన ఓ సూపర్ హిట్ సినిమాలోనూ ఓ క్యామియో రోల్ పోషించిందీ అందాల తార. ఈ సినిమాలు కూడా సూపర్ హిట్ గా నిలిచాయి. కానీ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయిన ఈ బ్యూటీకి క్యామియో రోల్స్ రావడం దురదృష్టకరమంటున్నారు చాలామంది. కాగా ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలు ఒకరో, ఇద్దరో ఉన్నారు. అందులో ఈ ముద్దుగుమ్మ కూడా ఒకరు. మరి అనంతపురం జిల్లాకు చెందిన ఈ తెలుగందం ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ మూవీలో తళుక్కున మెరిసిన ప్రియాంక జువాల్కర్.మ్యాడ్ స్క్వేర్ సినిమాలో లైలా అనే పాత్రలో కనిపించింది ప్రియాంక జువాల్కర్. అంతకు ముందు గతేడాది టిల్లు స్క్వేర్ మూవీలోనూ ఓ క్యామియో రోల్ పోషించింది. దీంతో ప్రియాంకను హీరోయిన్ గా చూడాలనుకున్న సినీ అభిమానులు నిరాశగా ఫీలవుతున్నారు. అంతకు ముందు గమనం, తిమ్మరుసు, ఎస్ ఆర్ కల్యాణ మండపం, ట్యాక్సీవాలా, కలవరమాయే సినిమాల్లో హీరోయిన్ గా నటించిందీ తెలుగుమ్మాయి.



## ఈ 4 సమస్యలు ఉన్నవారు ఖర్జూరాన్ని అస్సలు తినకూడదు..



ఖర్జూరం తినడం వల్ల కేవలం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే, కేవలం ప్రయోజనాలు మాత్రమే ఉన్నాయని మీరు అనుకుంటే అది పొరపాటే. ఎందుకంటే వీటి వల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్య నిపుణుల ప్రకారం, ఖర్జూరం అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తుంది. ఈ ఎండు ఫలాన్ని సరైన పరిమాణంలో సరైన విధానంలో ఆహారంలో చేర్చుకుంటే, మీ ఆరోగ్యం గణనీయంగా మెరుగవుతుంది. అయితే, కొంతమందికి ఖర్జూరం తినడం ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుందని మీకు తెలుసా? ఈ పండు వల్ల ఏర్పడే కొన్ని సమస్యల గురించి ఇక్కడ వివరంగా తెలుసుకోండి.కిడ్నీవ్యాధులుంటే ఎందుకు తినకూడదు?

మీరు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే, ఆరోగ్య నిపుణుడిని సంప్రదించకుండా ఖర్జూరాన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం మానుకోవాలి. ఖర్జూరాన్ని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉందని గమనించాలి. కాబట్టి, ఊబకాయం నుండి బయటపడాలనుకునేవారు ఖర్జూరం తినడాన్ని లిమిట్ లో మాత్రమే ఉంచుకోవాలి.

డయేరియా ఉన్నవారు..మీకు డయేరియా సమస్య ఉన్నట్లయితే, ఈ పండును తినడం మానేయాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత తీవ్రతరం చేయవచ్చు. అదే సమయంలో, దీనిని అతిగా తినడం వల్ల మలబద్ధకం కూడా పెరిగే ప్రమాదం ఉంది.గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలి

గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం. గర్భిణీ స్త్రీలు ఖర్జూరాన్ని అధికంగా తినకూడదు. మీరు గర్భవతి అయితే, వైద్యుడి సలహా లేకుండా ఈ ఎండు పండును తినడం మానుకోవాలి. అలాగే, ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉన్నవారు కూడా దీనిని ఆహారంలో భాగం చేయకూడదు. డయాబెటిస్ రోగులకు.. డయాబెటిస్ ఉన్నవారు ఖర్జూరాన్ని నిత్యం తినడం మానుకోవాలి. ఖర్జూరంలో సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెరలు సమృద్ధిగా ఉంటాయి దీని గ్లైసెమిక్ ఇండెక్స్ గ్లూకోజ్ కంటే ఎక్కువగా ఉంటుంది. చర్మ వ్యాధులు లేదా ఆస్తమా సమస్యలు ఉన్నవారు కూడా ఈ ఎండు పండును తినకూడదు. ఖర్జూరంలో ఉండే బూజు అలర్జీలు ఆస్తమా రోగుల్లో 70-80% మందిని ప్రభావితం చేస్తాయి. ఇవి చర్మంపై దద్దుర్లు కూడా కలిగించవచ్చు.

## ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు పండగే.. సూపర్ ఫీచర్స్‌తో లాంచ్‌కు రెడీ



ముఖ్యంగా ఎలక్ట్రిక్ ఎస్ యూవీ విభాగం టాప్ గేర్ లో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకి, టాటా, కియా, మహీంద్రా, ఎంజీ తదితర కంపెనీలు రాబోయే రెండు, మూడు నెలల్లో కొత్త ఎలక్ట్రిక్ ఎస్ యూవీలను విడుదల చేయనున్నాయి. వాటి వివరాలు, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం.మారుతీ సుజుకి ఇ-విటారా

మారుతీ సుజుకీ తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎస్ యూవీ ఇ-విటారాను విడుదల చేయడానికి సన్నాహాలు చేసింది. త్వరలోనే ఈ కారు మార్కెట్ లోకి రానుంది. ఈ కారును రెండు రకాల బ్యాటరీ ఎంపికలతో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. బేస్ వేరియంట్ లో 48.8 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంటుంది. జీటా, అల్ఫా వేరియంట్లకు పెద్ద బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఒక్కసారి ఫుల్ చార్జింగ్ చేస్తే సుమారు 500 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయవచ్చు. నెక్సా డీలర్ షిప్ ల ద్వారా ఇ-విటారా కారును విక్రయించనున్నారు.

టాటా హారియల్ ఈవీప్రముఖ కంపెనీ టాటా నుంచి హారియల్ ఎలక్ట్రిక్ ఎస్ యూవీ విడుదల కానుంది. ఢిల్లీలో ఇటీవల జరిగిన మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025లో ఈ కారు మోడల్ ను ప్రదర్శనకు ఉంచారు. త్వరలోనే మార్కెట్ లోకి విడుదల చేయనున్నట్టు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. హారియల్ ఈవీలో 75 కేడబ్ల్యూహెచ్ లిథియం %-% అయాన్ బ్యాటరీ అమర్చారు. సింగిల్ చార్జింగ్ తో సుమారు 500 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.కియా ఈవీ6 ఫేస్ లిఫ్ట్‌కియా మోటార్స్ నుంచి ఈవీ6 ఫేస్ లిఫ్ట్ త్వరలో విడుదల కానుంది. తన ఫ్లాగ్ షిఫ్ ఎలక్ట్రిక్ ఎస్ యూవీ వెర్షన్ ను కంపెనీ నవీకరించింది. గతంలో ఎక్కువ సామర్థ్యం కలిగిన 84 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీని దీనిలో ఏర్పాటు చేశారు. దీంతో రేంజ్ కూడా మరింత పెరగనుంది. ఆకట్టుకునే ఎక్స్ టీరియర్ డిజైన్ తో పాటు అనేక ప్రీమియం ఫీచర్లతో అందుబాటులోకి రానుంది.

మహీంద్రా ఎక్స్ యూవీ 3ఎక్స్ వోమహీంద్రా నుంచి కొత్త ఎక్స్ యూవీ 3ఎక్స్ వో ఎలక్ట్రిక్ కారు త్వరలో విడుదల కానుంది. ఈ కారు గతంలో చాలా ప్రదర్శనల్లో కనిపించింది. త్వరలోనే మార్కెట్ లోకి విడుదల కానుందని సమాచారం. ఇది ఎక్స్ యూవీ 400 కంటే చిన్నగా ఉంటుంది. టాటా పంచ్ తో ఈ కారుకు గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు.

ఎంజీ నుంచి మూడు కార్లుఎంజీ మోటార్స్ నుంచి త్వరలో మూడు ఎలక్ట్రిక్ కార్లు విడుదల కానున్నాయి. వీటిలో సైబర్ స్టర్, ఎం9 ఎంపీవీ కార్లు ఎంజీ ప్రీమియం అవుట్ లెట్ నుంచి విక్రయించనున్నారు. మూడో మోడల్ అయిన విండ్సర్ లో 50 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ అమర్చారు. సింగిల్ రీచార్జితో సుమారు 460 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.

## పూరన్, బదోని తుఫాన్ ఇన్నింగ్స్.. పంజాబ్ టార్గెట్ 172




ఐపీఎల్ (%ఖూా%) 2025 లో 13వ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయిన లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. దీంతో పంజాబ్ కింగ్స్‌కు 172 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.లక్నో జట్టు నుంచి నికోలస్ పూరన్ 44 పరుగులు, ఆయుష్ బడోని 41 పరుగులు చేశారు. ఐడెన్ మార్క్రమ్ 28 పరుగులు, అబ్దుల్ సమద్ 27 పరుగులు చేశారు. అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లు పడగొట్టాడు. లాకీ ఫెర్గూసన్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కో జాన్సెన్, యుజ్వేంద్ర చాహల్ తలా ఒక వికెట్ పడగొట్టారు.

రుజట్ల ప్లేయింగ్-11.. పంజాబ్ కింగ్స్: శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, సూర్యాంశ్ షెడ్జ్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కో జాన్సెన్, యుజ్వేంద్ర చాహల్, లాకీ ఫెర్గూసన్, అర్ష్‌దీప్ సింగ్.లక్నో సూపర్ జెయింట్స్: రిషబ్ పంత్ (కెప్టెన్ మరియు వికెట్ కీపర్), ఐడెన్ మార్క్రామ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, ఆయుష్ బదోని, దిగ్వేష్ రాఠీ, డేవిడ్ మిల్లర్, అబ్దుల్ సమద్, రవి బిష్ణోయ్, శార్దూల్ ఠాకూర్, అవేష్ ఖాన్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..